ఘనంగా గణనాథుడి శోభాయాత్ర

- వేలంలో పలు చోట్ల భారీగా పలికిన లడ్డూ ధర
- డప్పు చప్పుళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనాలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీలో గల కోదండ రామాలయంలోని గణేష్ నిమజ్జనంలో భాగంగా విఘ్నేశ్వరుడికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగా వైభవంగా అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని నిమజ్జనంకు తరలించారు అలాగే పట్టణంలోని 19వ వార్డు ముత్తిరెడ్డికుంటలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవాబులు నిర్వహిచారు.

దేవరకొండ : దేవరకొండలో గణనాథుడి శోభాయాత్ర బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ పట్టణంలోని పాత రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి శోభాయాత్రను మొట్ట మొదట ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. శోభాయాత్ర నేపథ్యంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్డీఓ శ్రీరాములు గణనాథుల శోభాయాత్ర,నిమజ్జన కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. కొండభీమనపల్లి చెరువు, పర్వతరావు చెరువుల వద్ద రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో అధికారులు,సిబ్బంది గణనాథుడి నిమజ్జనాలను పర్యవేక్షించారు.

రూ.77,777 పలికిన లడ్డూ

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని పెద్ద రామాలయం వద్ద గణనాథుడి లడ్డూని అఖిల భారత ఆదివాసీ జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ రూ.77,777కు వేలంపాటలో దక్కించుకున్నారు.

రూ.36500 పలికిన గణనాథుడి లడ్డూ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని 12వ వార్డులో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద బుధవారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ.36,500లకు బొమ్ము కాశయ్య దంపతులు లడ్డూను దక్కించుకున్నారు. అలాగే కలశాన్ని దుర్గయ్య దంపతులు దక్కించుకున్నారు. అనంతర గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. నాయకులు లాలునాయక్, ఎంపీటీసీ తిరుపతమ్మకాశయ్య, లింగయ్య, శ్రీనివాస్, శ్రీను, అంబికా, శ్రీను, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ : శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితర నాయకులు


మిర్యాలగూడ టౌన్ వినాయకుడి విగ్రహానికి అభిషేకం చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి


హాలియా : లడ్డూను దక్కించుకున్న గోర్ల సత్యనారాయణ దంపతులు


కొండమల్లేపల్లి : లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న బొమ్ము కాశయ్య దంపతులు

రూ.75వేలు పలికిన గణేశ్ లడ్డూ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణేష్ లడ్డూను గ్రామానికి చెందిన గుంటుక కృష్ణారెడ్డి దంపతులు వేలంలో రూ.75వేలకు దక్కించుకున్నారు. రెడ్డి కాలనీలోని లడ్డూను కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి రూ.65వేలకు లడ్డూను దక్కించుకున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అల్వాల గ్రామంలో వినాయకుడి నిమజ్జన వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జైవీర్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హాలియాలో రూ.1,00,116..

హాలియా: పట్టణంలోని భక్తాలయం క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద బుధవారం లడ్డూ వేలం నిర్వహించగా రూ.1,00,116కు హాలియా పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఎక్కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి సొంతం చేసుకున్నారు.అలాగే అనుములవారిగూడెం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద బుధవారం లడ్డూకు వేలం పాట నిర్వహించగా రూ.50,116లకు గ్రామానికి చెందిన గోర్ల సత్యనారాయణ దంపతులు సొంతం చేసుకున్నారు.

కోలాహలంగా గణేశ్ నిమజ్జనం

మాడుగులపల్లి : వినాయక చవితిని పురస్కరించుకొని మండపాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాల నిమజ్జనం బుధవారం కోలాహలంగా జరిగింది. కుక్కడం, ఆగామోత్కూరు, చిరుమర్తి, ఇందుగుల, చెరువుపల్లి, నారాయణపురం, కేశవాపురం, కొత్తగూడెం తదితర గ్రామాల్లో శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. కొత్తగూడెంలో రెండు చోట్ల లడ్డూ వేలం పాట నిర్వహించగా రూ. 90 వేలకుపైగా పాడి భక్తులు దక్కించుకున్నారు.

చందంపేట : మండల కేంద్రంలో బుధవారం గణేశ్ శోభాయాత్ర ప్రశాంత కొనసాగింది. ఆయా గణేశ్ ఉత్సవ కమిటీలు గణనాథుడి శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించి లడ్డూ వేలంపాటలో పోటీపడి లడ్డూను దక్కించుకున్నారు. చందంపేట గ్రామానికి చెందిన జబ్బు నిరంజన్ రూ.16,500లకు లడ్డూను దక్కించుకోగా మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద బోడ వెంకటయ్య రూ.55వేలకు లడ్డూను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, నాయకులు, పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన

డిండి : మండల కేంద్రంతోపాటు గోనకొల్, బొగ్గులదొన, ప్రతాప్‌నగర్, గోనబోయనపల్లి, కె.గౌరారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ తిరుపతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను పరిశీలించి తయారు చేసిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ.గోపరాజు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని రెండో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అమీర్ అలీకి వార్డు సభ్యులు దేవతల సైదయ్య వినతిపత్రం అందజేశారు. వార్డులో సీసీ రోడ్లు, డ్రైయినేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్థానికులు ఉన్నారు.

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు

త్రిపురారం : ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా కేసు నమోదు చేస్తామని త్రిపురారం ఎస్ఐ వీరశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న రెండు ఆటోలపై కేసులు నమోద చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు విధిగా పత్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలి


ధర్నా చేస్తున్న మహిళా సంఘాల నాయకురాళ్లు

పెద్దవూర : మండలంలోని పులిచర్లను నూతన మండలంగా ఏర్పాటు చేయాల్సిందేనని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పులిచర్ల మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బుధవారం మహిళా సంఘాలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో , సర్పంచ్ దాసరిసైదమ్మ నాగయ్య, ఉపసర్పంచ్ చిరంజీవి, పుల్లారెడ్డి, వెంకటయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ, కృష్ణ , మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యువత భక్తిభావం కలిగి ఉండడం అభినందనీయం


పాండురంగారెడ్డిని సన్మానిస్తున్న యువత

త్రిపురారం : యువత భక్తిభావం కలిగి ఉండడం అభినందనీయమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాండురంగా రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డిండి : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో సమ్మె చేస్తున్న మధ్యాహ్న బోజన కార్మికులకు ఆయన బుధవారం మద్దతు తెలిపి మాట్లాడారు. ఆయన వెంట ఆ సంఘం మండలాధ్యక్షుడు బి.లింగమయ్య, పరమేష్, లక్ష్మయ్య, జంగమ్మ, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జువ్విచెట్టుతండాలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాండు నాయక్, కేంద్ర ఇన్‌చార్జ్ సూర్య, బూత్ అధ్యక్షుడు ఏడుకొండలు, శంకర్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమప్రాధాన్యం

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మాడుగులపల్లి : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని ఆగామోత్కూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు 200మంది బుధవారం స్థానికంగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని పారిశ్రామిక, విద్య, వైద్య హబ్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మిర్యాలగూడలో 100పడకల దవాఖాన నిర్మాణం పూర్తయిందని, భవిష్యత్‌లో దీనిని 300పడకలకు విస్తరించి మెడికల్ కళాశాలను సైతం తీసుకొస్తానఅన్నారు. థర్మల్ ప్లాంటుతోపాటు మరో మూడు భారీ పరిశ్రమలు నియోజకవర్గ పరిధిలో రాబోతున్నాయని వీటిలో 3వేల మంది యువతకు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, ఎంపీపీ సలహాదారు పోకల రాజు, సర్పంచ్ ఆగా అఫ్జల్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చందు, నిమ్మల నవీన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు బాబయ్య పలువురు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

మిర్యాలగూడ : మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన నక్క విజయ్‌కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60వేలు మంజూరు కాగా ఆ చెక్కును బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు లబ్ధిదారుడికి అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుబాబు, నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకన్న, భిక్షం, సైదులు, సతీష్ పాల్గొన్నారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం 'మన ఊరు-మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండల పరిధిలోని పెద్దతండాలో రూ.83లక్షలు, శేరిపల్లిలో రూ.36లక్షలతో పాటు రూ.2.80కోట్లతో చేపట్టనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నేడు రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, ఆవాసాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు గాను భారీగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుపాకల సురేష్‌గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, రమావత్ పద్మతుల్యా నాయక్, సత్తయ్య, మోహన్,శ్రీను, మల్లేష్, తదితరులున్నారు.

సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కొండమల్లేపల్లి : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సుమారు రూ.32లక్షలతో నిర్మించిన మండల వనరుల కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా రూ.46లక్షలతో పాఠశాల భవనాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు కుంభం శ్రీనివాస్‌గౌడ్, లింగంయాదవ్, సురేష్, జెడ్పీటీసీ సలహదారుడు యుగంధర్‌రెడ్డి, లింగారెడ్డి, దస్రూనాయక్, ఎంఈఓ మాత్రునాయక్, రాజలింగం, యాదయ్య, లలయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల తిరస్కరణపై గవర్నర్ పునరాలోచించాలి


సమావేశంలో మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ ఉద్యమ నేత, విశ్వకర్మ ముద్దుబిడ్డ దాసోజు శ్రవణ్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కేటాయిస్తే గవర్నర్ తమిళిసై తిరస్కరణపై పునరాలోచించాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేత అన్నభిమోజు నాగార్జునచారి కోరారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రూపకల్పన ప్రొఫెసర్ జయశంకర్ వారసులు దాసోజు అని అన్నారు. గవర్నర్ ఈ విషయంపై పునరాలోచించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, నాయకులు గోవర్ధనచారి, సైదాచారి, ఈశ్వరాచారి, దుర్గాప్రసాద్, విశ్వనాథుల వైకుంఠాచారి తదితరులు పాల్గొన్నారు.

అయ్యా.. కేసీఆర్ గారూ మా సమస్యలు పరిష్కరించండి

- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

మిర్యాలగూడ టౌన్ : అయ్యా..ముఖ్యమంత్రి కేసీఆర్‌గారూ.. మా సమస్యలను పరిష్కరించండి అంటూ వంగి వంగి దండంపెట్టుతూ బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మె శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాలేబోయిన వరలక్ష్మి, పాలడుగు ప్రభావతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్‌రెడ్డి, సత్యనారాయణలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, పద్మమ్మ, గోవర్ధన, మధ్యాహ్న భోజనం జిల్లా నాయకురాలు ఖరీమున్నీసాబేగం, పార్వతి, రాణి, లక్ష్మి, ప్రమీల, శ్రీదేవి, ఝాన్సీ, వజ్రమ్మ, భాగ్యమ్మ, సత్యలక్ష్మి, మల్లేశ్వరీ, సుజాత, బేగం, సుజాత, భవానీ, నాగలక్ష్మి, రహీదా పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె బుధవారం 17వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోట్ల శోభ, పరిపూర్ణ, పద్మ, నిర్మల, విజయలక్ష్మి, అంజలి, అనిత, కల్యాణి, సుజాత, పార్వతి, చంద్రకళ, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : వంగి దండం పెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు


హాలియాలో వంటావార్పుతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు


చింతపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

చింతపల్లి : ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. అంగన్‌వాడీ సమ్మె 17వ రోజుకు చేరుకున్న సందర్భంగా చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎక్స్‌రోడ్డు వరకు అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుమతమ్మ, రమాదేవి, వెంకటమ్మ, అంజలి, పద్మ, శాంతాకుమారి, సరిత, వీణ, భారతి శారద తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వంటావార్పు

హాలియా : సమస్యల సాధన కోసం 17 రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంతో బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు వంటా వార్పు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు మద్దతు తెలిపి మాట్లాడారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మణెమ్మ, సుగుణమ్మ, ఎలమ్మ, ఫర్వీన్, శాంత, నీల, పుష్పమ్మ, కాశమ్మ, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

హాలియా : బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీపీఓ పద్మావతి తెలిపారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బేటీ బచావో..బేటీ పడావో, పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు ఎక్కడైన జరిగినట్లయితే టోల్ ఫ్రీ నంబర్లు 1098 తెలియజేయాలని అన్నారు. అనంతరం ఆడపిల్లలను పుట్టనివ్వాలని, బతకనివ్వాలని, చదివించి, ఎదగనివ్వాలని, బాల్య వివాహాలు నేరమని, వాటి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్స్‌పాల్ సంధ్యరాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

ఆశా కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలి

పెద్దవూర : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆశావర్కర్ల నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రయ్య, నాయకులు వెంకటమ్మ, సత్తమ్మ, మంగమ్మ, వెంకటమ్మ, రజిత, నాగమణి, సుగుణ, కవిత, రాణి, జ్యోతి, రజిత, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూరలో నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

మూడో రోజుకు ఆశాల సమ్మె

వేములపల్లి : తమ సమస్యల పరిష్కారం కోసం ఆశాలు చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, భిక్షం, ఏసు, సైదులు, ఆశాలు విఘ్నేశ్వరి, సుజాత, మణెమ్మ, కోటమ్మ, కవిత, దేవకమ్మ, రజిత, రేణుక, సైదులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ


క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

నాగార్జునసాగర్ : రాష్ట్రస్థాయికి ఎంపికైన నెట్‌బాల్ క్రీడాకారులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుషిరెడ్డి పాండురంగారెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. నల్లగొండ జిల్లా నెట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కార్యదర్శి కిరణకుమార్‌ల ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బుధవారం క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ జరిగింది. జిల్లాలో 200మంది క్రీడాకారులు హాజరుకాగా వారికి పోటీలు నిర్వహించి 12మంది బాలికలు,12మంది బాలురను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. వీరు ఈ నెల 30వతేదీనుంచి అక్టోబర్2వ తేదీ వరకు సికింద్రాబాద్ బొల్లారంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను పాండురంగారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ సిస్టర్ అన్నమ్మ, బాలత్రిజ, సిస్టర్‌క్లారా, తిరుమలగిరి(సాగర్)మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, పెద్దవూర ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రిరాంరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీఐపీ ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడిగా బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పడమటితండాకు చెందిన బాలునాయక్ సమాచార హక్కు చట్టం ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఈ మేరకు బుధవారం సమాచార హక్కు ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజునాయక్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నరేష్‌లు నియామక పత్రం అందజేసి మాట్లాడారు. సమాచారహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలకు చైతన్యవంతులను చేసేందుకు కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, కస్నా నాయక్, ధనుంజయ్య, రాంబాబు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పద్మశాలి సంఘాలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

\- సాక్షి, నెట్‌వర్క్


మిర్యాలగూడ : లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మిర్యాలగూడ అర్బన్ : నివాళులర్పిస్తున్న జాలకంటి, శంకర్ నాయక్, బీఎల్‌ఆర్


హాలియా : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


దేవరకొండ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ టౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీసీ సంఘం నేతలు


మిర్యాలగూడ : లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు


అడవిదేవులపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


నాగార్జునసాగర్ : లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


హాలియా : కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నేతలు


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తహసీల్దార్ కార్యాలయంలో


చింతపల్లి : మాల్ వెంకటేశ్వరనగర్‌లో..